IndiaFirst
LIFE INSURANCE

**Publication : Andhra Jyothy**
**Edition : Vishakapatnam**

**Date : Saturday, 9th November, 2013**

# బీమా పాలసీలకు డీమ్యాట్ అకౌంట్

■ **ఇండియా ఫస్ట్ సీఈవో నందగోపాల్**

విశాఖపట్నం, నవంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఇప్పటివరకు వరకు షేర్ మార్కెట్‌కు మాత్రమే పరిమితమైన డీమ్యాట్ ఖాతాలను ఇప్పుడు తాము జీవిత బీమా పాలసీలకు కూడా వర్తింపజేస్తున్నామని 'ఇండియా ఫస్ట్' బీమా కంపెనీ సీఈఓ నందగోపాల్ తెలిపారు. విశాఖపట్నం వచ్చిన ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాలసీ తీసుకున్న తరువాత 60 శాతం మంది అదే చిరునామాలో ఉండడం లేదని, ఆ తరువాత వారిని సంప్రదించడం కష్టమవుతున్నదన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు డీమ్యాట్ ఖాతా ఉపయోగపడుతుందన్నారు. సదరు పాలసీదారుడు ఆ తరువాత ఎన్ని పాలసీలు తీసుకున్న ఈ డీమ్యాట్ ఖాతాలోనే అన్ని వివరాలు నమోదవుతాయన్నారు. ఐఆర్‌డీఏ నిబంధనలకు అనుగుణంగానే తామీ విధానం అనుసరిస్తున్నామని, రాష్ట్రంలో డీమ్యాట్ ప్రారంభించిన తొలి కంపెనీ తమదేనన్నారు.

A Joint Venture of
Bank of Baroda Legal & General ANDHRA BANK